A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 121 శనివారం నవంబర్ 18- 2023 పేజీలు 4. వేల :4 /

# గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కు దారేది..?

**నిరసనకు నారా లోకేష్ పిలుపు.**



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 17:

తెలుగుదేశం – జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" పేరిట నిరసనకు పిలుపునిస్తున్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ..."బాహుబలిలో కుంతల రాజ్యం చూశాం, సైకో జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ అంతా గుంతల రాజ్యమైంది. అధ్వానస్థితిలో ఉన్న రోడ్లపై ప్రయాణం నరకంగా మారింది. తెలుగుదేశం–జనసేన సంయుక్తంగా 18,19 తేదీలల్లో మీమీ ప్రాంతాల్లో ఉన్న గుంతలు, అధ్వాన్నరోడ్ల ఫొటోలు, వీడియోలు తీసి హ్యాష్ ట్యాగ్‌లతో వివరాలు రాసి సోషల్ మీడియా అక్కౌంట్లలో పోస్టు చేసి.. సైకో సర్కారు మొద్దునిద్ర వదిలించండి" అని నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# మందుబాబులకు జగన్ సర్కార్ షాక్..



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 17:
వైసీపీ అధికారంలోకి రాగానే మద్యపానం నిషేధిస్తామని పదే పదే చెప్పిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఇదే మద్యాన్నే ఆదాయంగా చేసుకుని పరిపాలన సాగిస్తున్నారు. అదిగో.. ఇదిగో అంటూ నాలుగేళ్లుగా నియంత్రణ పేరుతోనే గడిపేసిన సీఎం వైఎస్ జగన్.. ఇప్పుడు 'జగనన్న మద్యం పెంపు' అంటూ లిక్కర్‌పై తెగ ధరలు పెంచేస్తున్నారు. కరోనా తర్వాత పలుమార్లు మద్యం ధరలు పెంచిన సిఎం జగన్ తాజాగా మరోసారి మందు బాబులకు భారీ షాక్ ఇచ్చారు.
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఒక్కసారిగా ధరలు పెంచేసింది ప్రభుత్వం. క్వార్టర్‌పై 10 నుంచి 20 రూపాయలు పెంచింది. అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ టాక్స్‌ను సవరించి రూపాయల్లో నుంచి శాతంలోకి మార్చి పన్నురూపంలో ఇలా ధరలను ఇలా మోతెక్కిస్తోంది జగన్ సర్కార్. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. అరిస్టోక్రాట్ ప్రిమియమ్, సుపీరియర్ విస్కీ, బ్యాగ్ పైపర్, గోల్డ్ రిజర్వ్ విస్కీలపై 750 ఎంఎల్‌కు 90 రూపాయలు వరకూ పెంచారు. మద్యం ప్రియులలో ఆధరణ ఉన్న ఆఫీసర్స్ చాయిస్, రాయల్ స్టాగ్ విస్కీలలో కొన్ని రకాల మద్యం సీసాలకు రేట్లు పెంపు జరిగింది. మొత్తం 1365 రకాల మద్యం బాటిళ్ల ధరలలో 10 నుంచి 90 రూపాయలు వరకూ ధరలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటనలో తెలిపింది. మరోవైపు.. కొన్ని ప్రీమియం బ్రాండ్ల ధరలు మాత్రం భారీగా పెరిగాయి. ఈ అధనపు ధర నవంబర్ 18 నుంచే అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.వచ్చే ఏడాది ఏపీలో ఎన్నికలు జరగబోతున్నాయి. దీంతో మద్యంపై భారీ ఆదాయమే లక్ష్యంగా జగన్ ఇలా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే.. వైసీపీ శ్రేణులు మాత్రం ఇదంతా మద్యం నియంత్రణలో భాగమేనని చెప్పుకుంటూ ఉండటం గమనార్హం. కాగా.. రెండేళ్ల కిందట మద్యం పన్ను రేట్లలో మార్పులు చేసిన సంగతి తెలిసిందే. వ్యాట్, అదనపు ఎక్సైజ్ డ్యూటీ ప్రత్యేక మార్జిన్‌లో హేతుబద్ధతను తీసుకొచ్చింది. దీంతో మద్యం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని మందుబాబులు భావించినప్పటికీ నాటి నుంచి పెంపుడే తప్ప తగ్గించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంకా కేసులు పెట్టి ఏం పీకుతారు..?



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 17:
ప్రభుత్వ వైపల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం వేధిస్తోందని ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు వాపోయారు. అయన మాట్లాడుతూ... నాలుగున్నరేళ్లుగా టీడీపీ నేతలపై వందలాది అక్రమ కేసులు పెట్టి ఏం సాధించారని.. ఇంకా కేసులు పెట్టి ఏం పీకుతారు? అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.
పాడిరైతుల ప్రగతికి కృషి చేసే నరేంద్ర.. రైతులపైనే దాడి చేయించారంటే ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. సంఘం డెయిరీని అక్రమించుకోవాలని ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసిందన్నారు. అది ఫలించకపోవడంతోనే దింపుడు కళ్ళం ఆశలా రైతులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. "చంద్రబాబు కోసం ఆత్మాహుతికి పాల్పడే నాయకులు, కార్యకర్తలు టీడీపీ సొంతం. అలాంటి వారు అక్రమ హత్యాయత్నం కేసులకు భయపడతారా జగన్ రెడ్డి. మీకు ఇంకా 5 నెలలే ఉంది ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి. ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్పి రాష్ట్రం నుంచి తన్ని తరుముతారు" అంటూ అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# ఏపీలో అందరూ నవ్వుకునేలా పరిస్థితిలు.

ఆంధ్ర ప్రగతి హిందూపురం నవంబర్ 17:

హి%శీ%దూపురంలో జనసేన, టీడీపీ సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. రాష్ట్రంలో పాలన దారుణంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ, జనసేన పార్టీలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బాలయ్య తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యల్ని ప్రస్తావించారు. డబుల్ రోడ్డు వస్తే తెలంగాణ అని.. సింగిల్ రోడ్డు వస్తే ఆంధ్ర అంటూ కేసీఆర్ అన్నారని.. అలా ఉంది రాష్ట్ర పరిస్థితి అన్నారు. అందరూ నవ్వుకునేలా పరిస్థితులు ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించక చాలామంది ఇబ్బందిపడుతున్నారన్నారు. ఒకప్పుడు ప్రపంచమంతా గొప్పగా చెప్పుకున్న రాష్ట్రాన్ని ఇలా చూస్తుంటే బాధగా ఉందన్నారు.



# వరల్డ్ కప్ లో ఏ జట్టుకు గెలిచే అవకాశాలు ఉన్నాయి..!



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ నవంబర్ 17:
వరల్డ్ కప్ 2023 ఫైనల్ కోసం ప్రపంచమంతా ఎదురుచూస్తుంది. ఈ మెగా టోర్నీ చివరిపోరులో ఏ జట్టు టైటిల్ గెలుస్తుందో అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ ఫలితం రావాలంటే ఒక్కరోజు వేచిచూస్తే సరిపోతుంది. ఇదిలా ఉంటే.. ఈ టోర్నీలో టీమిండియా అద్భుత ప్రదర్శన చూపించింది. ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఇక ఫైనల్స్ లోనూ ఇదే జోరు చూపించి టైటిల్ గెలువాలని భారత అభిమానులు కోరుతున్నారు. మరోవైపు ఆస్ట్రేలియా జట్టు తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడి.. అన్ని మ్యాచ్‌ల్లో గెలుపొందింది. అంతేకాకుండా.. సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి ఫైనల్లోకి అడుగుపెట్టింది. ఈ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ చాలా అద్భుతంగా ఉండనుంది. కొన్ని ప్రిడిక్షన్స్ ప్రకారం.. టీమిండియా ఇన్నింగ్స్ వేగంగా ప్రారంభించి.. ఆ తర్వాత ఎదురుదెబ్బలను ఎదుర్కొంటుందని తెలుపుతున్నారు. మరోవైపు.. ఫైనల్ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ మరో సెంచరీ సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పుతాడని.. ఫైనల్ మ్యాచ్‌లో జట్టును గెలిపించడంలో కీలకపాత్ర పోషిస్తాడనే అంచనాలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో బౌలర్ల పాత్ర చాలా కీలకం కానుంది. స్పిన్ బౌలర్ల పాత్ర చాలా బలంగా ఉంటుందని అంచనా.
ఇదిలా ఉంటే.. ఫైనల్ మ్యాచ్‌లో వాతావరణం కొంత ప్రభావాన్ని చూపుతుంది. వాతావరణం కారణంగా ఆటను నిలిపివేయకపోతే.. ఈ మ్యాచ్‌లో భారత్‌కే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసే అవకాశాలున్నాయి. ఈ మ్యాచ్‌లో.. ఆస్ట్రేలియా తరఫున మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మిచెల్ స్టార్క్, పాట్ కమ్మిన్స్ ప్రధాన పాత్రలు పోషించనున్నారు. భారత్ నుంచి రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడనున్నారు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, జస్ప్రీత్ బుమ్రా ప్రధాన పాత్రలు పోషించనున్నారు. ఇక.. మహమ్మద్ షమీ కీలక పాత్ర పోషించనున్నాడు. ఈ ప్రపంచకప్ ను భారత్ సొంతం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రిడిక్షన్స్ చెబుతున్నాయి.

# బాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడినే జరిగింది

**ప్రజలకు మంచి చేసి చంద్రబాబు ఎప్పుడూ సీఎం కాలేదు: సీఎం జగన్**
**చంద్రబాబు పాలనలో అన్నివర్గాలను మోసం చేశారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు.**
**బాబు సీఎంగా ఉన్నప్పుడు అంతా దోపిడినే జరిగిందని మండిపడ్డారు..**



నూజివీడు
తొలిసారి వెన్నుపోటుతో, రెండోసారి కార్గిల్ యుద్ధం పుణ్యాన, మూడోసారి రుణమాఫీతో అధికారంలోకి వచ్చారని ప్రస్తావించారు..త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయన్న సీఎం జగన్.. చంద్రబాబుకు మిగతా సామాజిక వర్గాలపై ఎలాంటి అభిప్రాయం ఉందో గుర్తు తెచ్చుకోవాలని ప్రజలకు సూచించారు. ఎస్సీలో ఎవరైనా పుట్టాలనుకుంటారా, బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మేనిఫెస్టోలపై కమిట్‌మెంట్ లేని నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు..ఎన్నికలు దగ్గరవుతున్న కొద్దీ తోడేళ్లంతా ఏకమవుతున్నారని సీఎం జగన్ మండిపడ్డారు. దొంగల ముఠా అంతా ఏకమై ప్రతి ఇంటికి బెంజ్ కారు ఇస్తామంటారు.. నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. 2014 చంద్రబాబు, పవన్ ఏకమై ఇచ్చిన హామీలు నెరవేర్చారా అని ఆలోచించాలని సూచించారు. తనకు ప్రజా దీవెనలు ఉన్నంత వరకు ఎవరితోనూ పొత్తు పెట్టుకోనని స్పష్టం చేశారు..సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడులో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయం కోసం కొత్తగా 42,307 మందికి డీకేటీ పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు భూముల పంపిణీని ప్రారంభించడంతోపాటు అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు అందజేశారు..



# కోటి పది లక్షల వ్యయంతో ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:
నంద్యాల పట్టణం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో నూతనంగా ఒక కోటి పది లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యాలయం కార్పొరేట్ స్థాయిలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేయడం జరిగిందని, నంద్యాల మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన నీటి సమస్య ఈ కార్యాలయ నిర్వహణ ద్వారా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజల తాగునీటి అవసరాల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం శిథిలావస్థకు చేరిన పరిస్థితిని గమనించి, కార్యాలయాన్ని 1 కోటి 10లక్షల రూపాయల వ్యయంతో రూపొందించడం జరిగిందన్నారు. నంద్యాల మండల పరిధిలోని గ్రామాలకు అత్యంత ప్రధాన అవసరాలు తీర్చే ఈ కార్యాలయం ప్రజలకు, సంభందిత అధికారులకు అందుబాటులో ఉంటుందన్నారు.





ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ మార్క్ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి, కౌన్సిలర్స్ కలాం భాష, వైసిపి నాయకులు అనిల్ అమృతరాజ్ సోమశేఖర్ రెడ్డి, పార్ధుడు ,నాగరాజు, అప్పన్న గౌడ్, రాజా జలీల్, మరియు అధికారులు పాల్గొన్నారు.

# 19న నంద్యాల జిల్లాకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక.

-ఎస్టి గ్రామాల్లో పర్యటించనున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి వి జి శంకర్రావు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్.

-ఎస్టీ కమిషన్ పర్యటనను విజయవంతం చేద్దాం.... జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజనులకు పిలుపు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:
ఈనెల నవంబర్19వ తేదీన ఆదివారం నంద్యాల జిల్లాలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు, ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పర్యటించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మీడియా సమావేశంలో తెలిపారు.
శుక్రవారం నంద్యాల జిల్లాలో జిపిఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి అనంతరం మీడియాతో మాట్లాడారు
ఈ సందర్భంగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి స్వీకారం చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా నంద్యాల జిల్లాకు చైర్మన్ వస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి అనేక సమస్యలు సంఘ నాయకుల ద్వారా కమిషన్ కార్యాలయంలో వినతి పత్రాలు పోవడంతో వినతి పత్రాలను స్వీకరించిన ఎస్టి కమిషన్ చైర్మన్ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు పర్యటిస్తున్నారని అన్నారు. శనివారం రాత్రి విజయనగరం నుంచి రైలు మార్గం ద్వారా వచ్చి 19వ తేదీ తెల్లవారుజామున 1 గంటకు నంద్యాలకు చేరుకొని రోడ్ల భవనాల శాఖ అతిథి గృహంలో చేరుకుంటారన్నారు. అనంతరం సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చేరుకొని ఎరుకుల ఎస్టీ కాలనీలో సందర్శిస్తారన్నారు. ఎరుకుల కమ్యూనిటికి చెందిన గిరిజనులు అడవుల్లో నివసిస్తూ ఎన్నో




అవస్థలు పడుతున్న ఎదురు బొంగుల విషయంపై ఆరాధిస్తారు. 11,40 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ శంకర్రావు, సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పాల్గొంటారు.
పాణ్యం లో గురుకుల రెసిడెన్షియల్ బాయ్స్ హాస్టల్లో సందర్శించి విద్యార్థులతో కలిసి సమావేశమవుతారు. విద్యార్థుల స్థితిగతులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం పాణ్యం మండలం సుగాలిమిట్ట గ్రామానికి సందర్శించి గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి అక్కడున్న సమస్యలపై పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. తర్వాత మహానందిశ్వరుని దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణం విజయనగరంకు బయలుదేరుతారన్నారు.
ఎస్టి కమిషన్ పర్యటనను ప్రతి ఒక్క గిరిజనులు సద్వినియోగం చేసుకొని వారి సమస్యలను వినతి పత్రాల ద్వారా షెడ్యూల్ ప్రోగ్రాం ప్రాంతాల్లో గిరిజనులు ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసుకోవాల్సిందిగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మీడియా సమావేశం నిర్వహించి గిరిజనులకు తెలియజేశారు. భారీ ఎత్తున గిరిజనులు చేరుకొని పర్యటన విజయవంతం చేయాలని కోరారు.
ఈ సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, వైయస్సార్సీపి జోనల్ ఇన్చార్జి, జిపిఎస్ సలహాదారుడు బిలావత్ శంకర్ నాయక్, జిపిఎస్ నంద్యాల మహిళ అధ్యక్షురాలు ఉషారాణి, జిపిఎస్ కార్యదర్శి శివుడు నాయక్ జిపిఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలా నాయక్, సహాయ కార్యదర్శి దేవేంద్ర నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జి విక్రమ్ నాయక్, జిపిఎస్ నాయకులు అంకారావు, మరియు తదితరులు పాల్గొన్నారు

# రసాయన ఫ్యాక్టరీలలో నివారణ చర్యలు చేపట్టండి.

-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 17:
ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రమాదకర రసాయన ఫ్యాక్టరీలలో నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రసాయన ఫ్యాక్టరీలలో నివారణ చర్యలపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రమాదకర రసాయన ఫ్యాక్టరీలలో ప్రమాద నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదకర ఫ్యాక్టరీల సమీపంలోని ఆవాస ప్రజలకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదకర ఫ్యాక్టరీలలో తీసుకోవలసిన భద్రత ప్రమాణాలను, వ్యక్తిగత భద్రత పరికరాల గురించి, ఫ్యాక్టరీల్లో తీసుకోవలసిన భద్రత కార్యాచరణ గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీల డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఐ నారాయణ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఫ్యాక్టరీని అత్యధిక తీవ్ర ప్రమాదకారక ఫ్యాక్టరీగా గుర్తించడమైనదని కలెక్టర్ కు వివరించారు. అన్నారు. ఫ్యాక్టరీల చట్టం కింద ఉన్న ఫ్యాక్టరీల వివరాలు, డిస్టిక్ క్రైసిస్ గ్రూప్ విధుల గురించి విశదీకరించారు. ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ తమ శాఖ తరపున తరచుగా సేఫ్టీ కార్యక్రమాలు, సేఫ్టీ ట్రైనింగ్లు, మాక్ డ్రిల్ నిర్వహిస్తూ ఫ్యాక్టరీలలో పనివారాలకు, ఉద్యోగులకు పారిశ్రామిక భద్రత గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

# రైల్వే జీఎంకు వినతిపత్రం వచ్చిన సిపిఎం నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:



నంద్యాల లోని రైల్వే స్టేషన్ ఆధునికరణ పనులు వెంటనే పూర్తి చేయాలని కర్నూలు నంద్యాల రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలని కర్నూలు విజయవాడ ఎక్స్ప్రెస్ రైలు నడపాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పాణ్యం రైల్వే స్టేషన్ లో రైల్వే జీ ఎం ఏ కె. జైన్కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు సిఐటియు జిల్లా కార్యదర్శి వి. బాల వెంకట్ సిఐటియు మండల కార్యదర్శి కే. భాస్కర్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్ నాయకులు సతీష్, రాజాల తో కలిసి వారు మాట్లాడుతూ.. నంద్యాల రైల్వే స్టేషన్ నుండి ప్యాసింజర్ రైళ్లు మరియు ,డబ్లింగ్ పనులు త్వరగా పూర్తిచేసి నూనెపల్లె,బొమ్మలసత్రం సత్రం ప్రాంతాల్లో అండర్ పాసు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కొత్త రైళు ఈ ప్రాంతం గుండా వేయాలని అన్నారు. నంద్యాల రైల్వే స్టేషన్లో ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని , డబ్లింగ్ పనులు త్వరగా పూర్తి చేసి నంద్యాల -విజయవాడ ప్రయాణ సమయాన్ని తగ్గించాలని, నంద్యాల మీదుగా ప్యాసింజర్ రైళ్లు విజయవాడ- గుంతకల్ మధ్యల నడపాలని,నంద్యాల నుండి హైదరాబాద్ కు రద్దీ ఎక్కువగా ఉన్నందున మరొక ఎక్స్ప్రెస్ రైలు వేయాలని, నంద్యాల మీదుగా ముంబైకి రైలు వేయాలని కర్నూల్ నుండి విజయవాడకు రెగ్యులర్ ఎక్స్ప్రెస్ రైలు నడపాలని, కర్నూలు నుండి నంద్యాలకు రైల్వే లైన్ నిర్మించాలని, అలాగే శ్రీశైలానికి రైల్వే లైను నిర్మించాలని నంద్యాలలో ఉన్న నూనెపల్లె రైల్వే గేటు దగ్గర అండర్ పాస్ బ్రిడ్జిని వెడల్పుగా నిర్మించాలని, అలాగే మూల సాగరం రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని, నంద్యాల రైల్వే స్టేషన్లో ప్లాట్ఫారంల సంఖ్య పెంచుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్ నిర్మించాలని వృద్ధులు వికలాంగులు మహిళలు మెట్లు ఎక్కి దిగేందుకు చాలా అసౌకర్యంగా ఉన్నందున ఈ సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే పాణ్యం లో అన్ని రైళ్లు ఆగేలాగా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కాకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు తెలిపారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాదాన్యత.

-జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:
నంద్యాల జిల్లా సాయుధ పోలీసు బలగాలతో ప్రతి నెలకు ఒకసారిగా ఏర్పాటు చేసిన " పోలీసు దర్బార్ " కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత ప్రతి నెల పోలీసు దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని,దీనిని జిల్లా సాయుధ పోలీసు బలగాలు సద్వినియోగం చేసుకొని మీకున్న కష్టలను,సమస్యలను మాతో పంచుకోవాలని వాటిని వీలైనంత త్వరగా పరిస్కరిస్తామని బారోసా కల్పించారు. అనంతరం సిబ్బంది వారి దైనందిన విధులలో సమస్యలు అనగా బందోబస్తు,పికెట్ డ్యూటి లు,ప్రముఖుల బందోబస్తు,ఎస్కార్ట్ డ్యూటి లు ,సరండర్ లీవ్స్ గురించి, జిపిఎఫ్ లోన్, కొ ఆపరేటివ్ లోన్, ఏ పి జి ఎల్ ఐ బాండ్స్,పికెట్స్ లలో వారి సమస్యలు మొదలగునవి తెలియజేశారు. జిల్లా ఎస్పీ గారు వాటన్నిటిని పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఏ.ఆర్ పోలీసుల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలౌతుందన్నారు. ఇందులో భాగంగా ఏఆర్ సిబ్బందికి అందరికీ మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అందరికీ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు మరియు సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండడానికి యోగా, ధ్యానం గురించి ప్రత్యేక తరగతులు త్వరలో నిర్వహించడం జరిగిందన్నారు. మీదైనందిన విధులలో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్నెస్ ను మెరుగుపరచడం జరగాలని,ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా విదులు నిర్వహించాలని తెలియజేశారు. పికెట్ డ్యూటి లు ,ప్రముఖుల బందోబస్తు, తదితర విధులు మరింత సమర్థవంతంగా నివహించాలనిసిబ్బంది సంక్షేమంలో భాగంగా సిబ్బంది ఆరోగ్యపరంగా మరియు సిబ్బంది యొక్క పిల్లలకు మంచి విద్యను ఇవ్వడం కొరకు కృషి చేయాలని పై విషయాలలో ఏవైనా సహాయం కావాలనుకుంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చునని తెలియజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ఇంతవరకు పై విషయాలలో మీరు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోశాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని వీలైనంత త్వరగా మీ సమస్యలను పరిస్కరిస్తానని సిబ్బందికి జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. అందరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీజి.వెంకట రాముడు,స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి జె.వి సంతోష్ ,ఏ.ఆర్ డి.ఎస్.పి రంగముణి, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మంజునాథ్, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభిరుచి మధు.

-బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గా అభిరుచి మదు నియామకం.

-కేంద్ర ప్రభుత్వ అండదండలు ఉన్న అభిరుచి మదు.

-అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం.

-కార్యకర్తలకు భరోసా...సేవా కార్యక్రమాలతో గుర్తింపు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:
నంద్యాలలో రాజకీయాలు వేడిపుట్టిస్తున్నాయి. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్న అధికార,ప్రతిపక్ష పార్టీలతో పాటు కేంద్ర పార్టీల నుంచి నేతలు నంద్యాల ఎన్నికల్లో పోటీచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దేశంలో రాజకీయంగా నంద్యాలకు ప్రత్యేక స్థానం ఉంది. నంద్యాల నుంచి రాష్ట్రపతి,ప్రధానమంత్రి,మినిస్టర్లు,స్పీకర్,ఎంపి,ఎమ్మెల్యే లు గా ఎందరో నాయకులు రాజకీయ పదవులు పొందారు. నంద్యాలలో ఏ పార్టీ నుంచి పోటీచేసిన దేశవ్యాప్తంగా గుర్తింపు వస్తుంది. రాజకీయ సంచానాలకు పెట్టింది నంద్యాల. నంద్యాలలో రోజు,రోజుకు రాజకీయాలు హీట్ పుట్టిస్తున్నాయి. నంద్యాల రాజకీయాల్లో మరో సంచలనానికి నాంది పలికింది. నంద్యాల అసెంబ్లీ బరిలోకి అందరికీ సుపరిచితుడైన అభిరుచి మదు( మధుసూధన్ రావు) రంగప్రవేశం హాట్ టాపిక్ గా మారిపోయింది. నంద్యాల ప్రజలు ఎవరూ ఊహించని విధంగా బరిలోకి వస్తుండడంతో రాజకీయ చర్చ మొదలైంది. ఇటీవల కాలంలో బిజెపి స్టేట్ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అధిష్టానం ఆదేశాల మేరకు అసెంబ్లీ కన్వీనర్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బిజెపి నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా అభిరుచి మధును అధిష్టానం నిర్ణయించింది. పార్టీ ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో నియమించిన కన్వీనర్లు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆదేశించారు. బిజెపి కేంద్ర నాయకులు నడ్డా ,తదితర నాయకుల ఆశీస్సులు మెండుగా అభిరుచి మధుకు వున్నాయి. ఈ నేపథ్యంలోనే నంద్యాల అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమయ్యారు. భవిషత్ ప్రణాళికను సిద్ధం చేసుకొని త్వరలో నంద్యాల నియోజకవర్గం లోని స్నేహితులు,బంధువులు,శ్రేయోభిలాషులు,పార్టీ పెద్దలు,కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసేందుకు సిద్ధం అయ్యారు. ప్రణాళికను మీడియా సమావేశం ద్వారా ముందుకు సాగనున్నారు. గత 25 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీలో ఎన్నో పదవులు పొంది పార్టీ కి న్యాయం చేశారు. 2019 ఎన్నికల అనంతరం బిజెపి పార్టీ లో చేరి బిజెపి కేంద్ర పెద్దలలో శబాష్ అనిపించుకున్నారు. జీవితంలో కలకు కన్న అవకాశం లభించడంతో పోటీలో నిలబడేందుకు ఆసక్తి చూపుతున్నారు. బిజెపి ప్రభుత్వంలోని పెద్దలు ఆదేశిస్తే పోటీకి సిద్ధం అంటున్నారు. అధిష్టానం ఎవరికైనా బలపరుస్తే వారికి సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి సిద్దంగా వున్నారు. దేవుడి ఆశీస్సులతో చిన్న వ్యాపారం ప్రారంభించి అనతికాలంలో మంచి పేరు తెచ్చుకొని వివిధ వ్యాపారాల్లో మంచి లాభాలు గడించారు. వ్యాపారాల్లో వచ్చిన లాభాల్లో కొంత పేద ప్రజలకు,దేవాలయాలకు,మసీదులకు,చర్చి లకు వివిధ ప్రాంతాల్లో సహాయం అందించేవారు. ప్రచారాలకు దూరంగా సేవా కార్యక్రమాలు చేసేవారు. ప్రధానంగా నంద్యాల ప్రజలకు సుపరిచితుడు. సేవతో పాటు ఏ పార్టీలో వున్నా కార్యకర్తలకు భరోసా ఇచ్చేవారు. నంద్యాలలో కొద్ది రోజుల్లో ఏర్పాటుచేస్తున్న మీడియా సమావేశంలో పూర్తి వివరాలు తెలియనున్నాయి.

# బూత్ స్థాయి అధికారులు నిర్లక్ష్య ధోరణి విడనాడి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించండి.

**-ఓటర్ల జాబితా సవరణను సీరియస్ గా తీసుకోండి.-బిఎల్ఓ లు, సంబంధిత ఏఈఆర్ఓ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 17:
ఓటర్ల జాబితా సవరణలో బూత్ స్థాయి అధికారులు నిర్లక్ష్య ధోరణి విడనాడి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ బిఎల్ఓలు, సంబంధిత ఏఈఆర్ఓ లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ఆళ్లగడ్డ, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల బూత్ స్థాయి అధికారులు, సంబంధిత మండలాల తాసిల్దారులతో ఓటర్ల జాబితా సవరణపై సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి బూత్ స్థాయి అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోందని పనితీరు మెరుగుపరుచుకుని పెండింగ్ లో వున్న క్లెయిమ్ లన్నింటినీ ఆదివారం లోపు పూర్తి చేయాలని బిఎల్ఓ లు, సంబంధిత ఏఈఆర్ఓ లను ఆదేశించారు. ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల పరిశీలకులు పరిశీలించనున్న నేపథ్యంలో ఓటర్ల సవరణ అంశాన్ని బూత్ స్థాయి అధికారులు సీరియస్ గా తీసుకొని స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించాలన్నారు. అధికమంది బిఎల్వోలు, సచివాలయ సిబ్బంది మొదటిసారిగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని... ఎలాంటి తప్పులకు తావివ్వకుండా పూర్తిస్థాయిలో శిక్షణ పొంది స్పష్టమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. మరోసారి బిఎల్ఓ లందరికీ వర్చువల్ విధానం ద్వారా శిక్షణ ఇవ్వాలన్నారు. బిఎల్వో రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తూ విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న పొరపాటు జరిగిన సంబంధిత అధికారులందరూ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్ల చేర్పులు, జంక్ కరెక్షన్స్, ఒకే ఇంట్లో పదిమందికి మించి ఓటర్లు, తొలగింపులు తదితర అంశాలపై తరోగా ఉండాలన్నారు. సుమోటోగా ఓటర్లను తొలగించకుండా ప్రతి ఓటర్ కు సంబంధించి పక్కా రిపోర్టును రిజిస్టర్ లో నమోదు చేసి భద్రపరుచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.




ఆళ్లగడ్డ, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాలలోని బూత్ స్థాయి అధికారులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల జాబితా సవరణలో పెండింగ్లో ఉన్న దరఖాస్తుల ప్రక్రియపై బూత్ స్థాయి అధికారులను కలెక్టర్ ప్రశ్నిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ సిరివెళ్ల, ఆళ్లగడ్డ, రుద్రవరం, చాగలమర్రి మండలాల్లో ఫారం-6 దరఖాస్తులు 3324, ఫారం-7 దరఖాస్తులు 1559, ఫారం-8 దరఖాస్తులు 2350 పెండింగ్ లో వున్నాయని వీటన్నింటినీ రెండు రోజుల్లో క్లియర్ చేసి ఓటర్ల జాబితాలో పొందుపరచాలన్నారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలో ఫారం-6 దరఖాస్తులు 4102, ఫారం-7 దరఖాస్తులు 574, ఫారం-8 దరఖాస్తులు 1965 పెండింగ్ లో వున్నాయని వీటన్నింటినీ ఆదివారంలోగా క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బోగస్ ఓటర్ల తొలగింపుకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు 18 నుండి 21 సంవత్సరాలలోపు ఉన్న వ్యక్తులకే ఫారం-6 దరఖాస్తులు స్వీకరించాలని, చేర్పులు, మార్పులకు సంబంధించి ఫారం-7,8 లను వినియోగించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సమీపంలో ఉన్న విద్యా సంస్థల్లో 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల నూతన ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నాలుగు శాతం కన్నా అధికంగా అడిషన్స్ ఉంటే సంబంధిత ఏఈఆర్ఓ లు స్వయంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశానికి గైరు హాజరైన బిఎల్ఓ లకు సంజాయిషీ మెమోలను జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బిఎల్ఓ లు సంబంధిత మండల తాసిల్దార్లు నియోజకవర్గ ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భూ పంపిణీ క్రింద అర్హులైన లబ్ధదారులకు భూ పట్టాలు పంపిణీ.

**- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 17:
భూమిలేని పేదలకు భూమిని అందిస్తూ... భూములపై సర్వహక్కులు కల్పిస్తూ జిల్లాలో అర్హులైన లబ్ధదారులకు భూ యాజమాన్య హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రవారం ఏలూరు జిల్లా నూజివీడులో బహిరంగ సభ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20,24,709 మందికి లబ్ధి చేకూరుస్తూ 35,44,866 ఎకరాల భూములకు సర్వ హక్కులు కల్పిస్తూ భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ చేసే లాంఛన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, ప్రభుత్వ మైనార్టీ సలహాదారుడు హబీబుల్లా, బనగానపల్లె శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భూములపై సర్వహక్కులు కల్పిస్తూ అర్హులైన నిరుపేదలందరికీ భూ పట్టాల పంపిణీ చేస్తున్నామన్నారు. ఫ్రీహోల్డ్ అసైన్‌మెంట్ భూములకు సంబంధించి డోన్ డివిజన్ లో 2296 మంది లబ్ధిదారులకు 3843.96 ఎకరాలు, ఆత్మకూరు డివిజన్ లో 3455 మంది లబ్ధదారులకు 6017.36 ఎకరాలు, నంద్యాల డివిజన్ లో 703 మంది లబ్ధదారులకు 1098.37 ఎకరాల భూములకు సర్వ హక్కులు కల్పించామన్నారు.

భూమి లేని నిరుపేదలకు నంద్యాల డివిజన్ లో 531 మంది లబ్ధిదారులకు 705.43 ఎకరాలు, ఆత్మకూరు డివిజన్ లో 129 మంది లబ్ధిదారులకు 154.30 ఎకరాలు, డోన్ డివిజన్ లో 1716 మంది లబ్ధదారులకు 2561.14 ఎకరాల కొత్త డి పట్టాలను జిల్లాలో ఉన్న 2376 మంది లబ్ధిదారులకు 3420.87 ఎకరాలు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

గ్రామ సర్వీస్ ఇనామ్ భూములకు సంబంధించి డోన్ డివిజన్ లో 5319 మంది లబ్ధిదారులకు 9223.956 ఎకరాలు, ఆత్మకూరు డివిజన్ లో 6527 మంది లబ్ధిదారులకు 11157.69 ఎకరాలు, నంద్యాల డివిజన్ లో 10800 మంది లబ్ధిదారులకు 19646.6 ఎకరాలు సర్వీస్ ఇనామ్ తొలగించడం ద్వారా 22646 మంది లబ్ధిదారులకు 40,028.246 ఎకరాలు లబ్ధి జరిగిందన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ వారికి స్మశాన వాటికలకు సంబంధించి 10 ఎకరాల 10 సెంట్లు భూమిని కేటాయించామన్నారు. అలాగే జగనన్న శాశ్వత భూ హక్కు భూ పథకం కింద రెండవ దశ రీసర్వే లో చేపట్టిన 73 గ్రామాల్లో 38,754 మంది రైతులకు



1లక్షా 53 వేల ఎకరాల 988 సెంట్ల భూములకు సంబంధించిన భూహక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉన్న భూ సమస్యలకు ప్రభుత్వం చర్మ గీతం పాడుతూ భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. భూమిలేని దళిత, బడుగు బలహీన వర్గాలకు, ఇప్పటికే అసైన్డ్ గ్రామ సర్వీస్ ఇనామ్, ఎస్సీ కార్పొరేషన్ (ఎల్పీఎస్) భూములు పొందిన వారికి వాటిపై సర్వ హక్కులు కల్పించే భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీకి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు రెవెన్యూ వ్యవస్థలో ఇదొక చారిత్రాత్మక మార్పులకు నాంది అవుతుందన్నారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు అతిథుల చేతుల మీదుగా పట్టాలు పంపిణీ జేశారు.

# ప్రతి గడపలో సంక్షేమ పరవళ్ళు... ఎమ్మెల్యే శిల్పా రవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ని 33 వ వార్డు జ్ఞానాపురం నందు 176వ రోజు శుక్రవారం ఉదయం 7 గంటల నుండి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు కౌన్సిలర్ ఎద్దు మనోరంజని వార్డు ఇంచార్జ్ ఎద్దు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులతో ఆప్యాయంగా పలకరిస్తూ అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుంటూ వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది జగనన్న ప్రభుత్వంలో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాతో పాటు సంక్షేమ పథకాలు కూడా సంతృప్తిగా వస్తున్నాయని ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏ రీతిలో అందుతున్నాయి, ఎంత మంది తీసుకుంటున్నారు, పథకాలు ద్వారా ఎంత మంది లబ్ది పొందుతున్నారు, అన్న విషయాలపై ప్రజల ను అడిగి తెలుసుకోవడం జరిగింది అన్నారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుందని.అదేవిధంగా ప్రజలకు కావలసిన ధృవీకరణ పత్రాలు కోసం వివిధ రకాల కార్యాలయాలు చుట్టూ తిరగకుండా తమ తమ పరిధిలో ఉన్న సచివాలయాలలోనే ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలకు ఏ సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే పరిష్కరించేందుకు మీకు నేను కృషి చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కలాం భాష, సచివాలయ కన్వీనర్ దాల్మిల్ అమీర్, వైసిపి నాయకులు దేవ నగర్ బాషా, భాస్కర్ రెడ్డి అనిల్ అమృత రాజ్, రామచంద్రుడు ,కారు రవికుమార్,వార్డు వైసిపి నాయకులు ఎద్దుల ప్రవీణ్ ,ప్రసన్న జీవన్,సంజీవ,పాల్, మరియు సచివాల సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.





# ధర్మరక్షణే ద్యేయంగా తితిదే  కార్యక్రమాలు.

**- తితిదే ధర్మకర్తల మండలి సభ్యులువై. సీతారామిరెడ్డి**

**-ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**

ఆంధ్ర ప్రగతి మంత్రాలయం నవంబర్ 17:
సనాతన భారతీయ వైదిక ధర్మాన్ని వాడవాడలా వ్యాప్తి చేయడమే ద్యేయంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ పనిచేస్తున్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మకర్తల మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి అన్నారు. మంత్రాలయం, పాతపట్టణంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. ముగింపు సందర్భంగా గోమాతతో నగర సంకీర్తన శోభాయాత్ర, గోపూజతో పాటు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొని గోమాతకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మప్రచార మండలి సభ్యులు పి.సూర్యనారాయణ, ఎన్.భీమిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పి.భీమాచార్యులు, అర్చకులు శ్రీరంగం శేషాచార్యులు మధుసూధనా చార్యులు, భాస్కరా చార్యులు, వెంకటేష్, ప్రవీణ్, రంగయ్య, విశ్రాంత తహశీల్దార్ బాబూరావు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, సబ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల రాజు, మండల ఉపాధ్యక్షులు పులికుక్క రఘు, గోరుకల్లు కృష్ణ, ఎంపిటిసి వెంకటేశ్ శెట్టి, కురువ మల్లిఖార్జున, జనార్ధన్ రెడ్డి, శ్రీశైలం ధర్మకర్తల మండలి సభ్యులు సుజాతా శంకర్, విజయమోహనా చార్యులు, శివ కుమార్, ఈరయ్య శెట్టి, తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చాంద్ బడలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న కౌన్సిలర్ తమిమ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:
నంద్యాల పట్టణంలోని 11 వ వార్డు చాంద్ బడా నందు అనేక అభివృద్ధి పనులు చేస్తూ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైఎస్ఆర్సిపి యువ నాయకులు కౌన్సిలర్ తమిమ్. శుక్రవారం 11వా వార్డు చాంద్ బడా లో నిర్మిస్తున్నవి కేవలం రహదారులు మాత్రమే కాదు ప్రజల హృదయాలను గెలవటానికి వేసిన మార్గాలు. ప్రజల మధ్య ఉంటూ ప్రజలతో మమేకమవుతూ ఎన్నో ఏళ్లుగా కనీస అవసరాల కోసం ఎదురుచూస్తున్నటువంటి వార్డు ప్రజలకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. ఈరోజు వార్డులో చేసినటువంటి ప్రతి అభివృద్ధి పని చెబుతుంది పేద ప్రజల పట్ల సేవ చేయాలన్న జననాయకుని అభిమతం ఏంటో... ఇదేవిధంగా వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరచి రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపాలనను మా వార్డులో కూడా ప్రతిబింబించేలాగా చేస్తున్నటువంటి యువ నాయకుడు ఎస్ ఎం డి తమిమ్ కౌన్సిలర్




దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోనటువంటి వార్డును అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలోనే వాటి యొక్క రూపురేఖలను మార్చేసి చిత్తశుద్ధితో సేవ చేస్తున్నటువంటి ఇటువంటి యువ నాయకులను కదా నేడు మన సమాజం కోరుకుంటున్నది ప్రజల ఆశీస్సులతో ఓటమి ఎరుగని సైనికుడిలా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు యువనేత ఎంత ఎదిగినప్పటికీ ఒదిగి ఉంటూ ఈ వార్డు ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తూ వార్డు ప్రజలు తనను కౌన్సిలర్గా ఎన్నుకోవడం తద్వారా వారి సేవకై నిరంతరం పాటుపడుతుండటం తనకి ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని చెప్పటం విశేషం.

# నూతన ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ప్రారంభం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 17:
నంద్యాల పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గ్రామీణ నీటి సరఫరా కార్యాలయ భవనాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో 1.10 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రజల తాగునీటి సమస్యలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తెలుసుకునేందుకు జిల్లా స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గ్రామీణ నీటి సరఫరా విభాగపు కార్యాలయాన్ని ప్రారంభించుకున్నామన్నారు. కార్యాలయ నిర్మాణానికి సుమారు కోటి పది లక్షల రూపాయల వ్యయంతో కార్పొరేట్ స్థాయిలో నిర్మించడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు బోర్వెల్స్ తదితర నీటి పనులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, ఈఈలు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్ర ప్రగతి తెలుగు దినపత్రిక



# మోసపోయిన మహిళలకు న్యాయం చేయలేని దిశా చట్టం ఎందుకు ?

ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 17:
మోసపోయిన బాధిత మహిళలకు న్యాయం చేయలేని, రక్షణ కల్పించలేని దిశా చట్టం ఎందుకని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి నిలదీశారు. కురువ సుగుణమ్మ మరియు లక్ష్మీ లకు న్యాయం చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడవ రోజు చివరి రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళలు పోరాటానికి యస్సీ యస్టీ బిసి మైనార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్ పాములు కుమార్ మాదిగ, సురేష్ మాదిగ, కళా మండలి విజయ్, యస్టీ నాయకులు కైలాష్ నాయక్, బి.సి.నాయకులు శేషఫణి, నక్కలమిట్ట శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు మరియు రిటైర్డ్ తహశీల్దార్ రోషన్ అలీ , సంచార జాతుల ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరాదేవి,బేడ బుడగ జంగం మహిళా అధ్యక్షురాలు శిరిగిరి లక్ష్మీ, జాతీయ అధ్యక్షుడు తాటికొండ నారాయణ, రాయలసీమ రాష్ట్ర సాధన సమితి నాయకులు సీమకృష్ణ , నేషనల్ యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముక్తార్ బాషా, కురువ సంఘం, వికలాంగుల సంక్షేమం సంఘం



అందరూ డి.యస్.పి యుగంధర్ బాబు మామ అయిన కమ్మ వెంకటేశ్వర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో కురువ సుగుణమ్మ మరియు లక్ష్మీ లను ఆర్థికంగా మోసం చేసి దాదాపు పన్నెండు సంవత్సరాలుగా వారిని మానసిక వేదనకు గురిచేస్తున్నా, డి.యస్.పి.యుగంధర్ బాబు చలనం లేకుండా చోద్యం చూస్తూ ఉండటం సిగ్గుచేటని ఆమె అన్నారు. అనంతరం మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ దళిత గిరజనులన్నా, మహిళలన్నా ఏ మాత్రం సదభిప్రాయం లేని డి.యస్.పి యుగంధర్ బాబును ఎస్సీ ఎస్టీ సెల్ కు ఛార్జ్ ఇవ్వడం అట్రాసిటీ కేసులను నీరుగార్చడమేనని ఆమె అన్నారు. కురువ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తిన కిరణ్ కుమార్ అధ్యక్షతన చివరి రోజు నిరాహార దీక్షలను నక్కలమిట్ట శ్రీనివాసులు, శేషఫణి, న్యాయవాదులు బలరామ్, లక్ష్మన్న మరియు వికలాంగుల సంక్షేమం సంఘం అధ్యక్షులు ఎల్లప్ప లు కలసి దీక్ష చేపట్టిన వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను ముగింపు పలికారు. బాధితురాలు సుగుణమ్మ తో పాటు దీక్షలో మహిళా ఐక్య వేదిక సభ్యులు భారతమ్మ , కొమ్ము పెద్దక్క, ఆకుతోట పద్మావతి, లక్ష్మేశ్వరి, షేకూన్ బీలు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి.

**- 28 దేశాల్లో మహిళలు -సమర్థవంతంగా పాలన చేస్తున్నారు. -2024లో మహిళా చట్టం నమోదు చేయాలి.**

**-మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలి. -మోడీకి మహిళలంటే గౌరవం లేదు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:
మోడీకి మహిళలు అంటే గౌరవం లేదని, పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి కూడా ప్రథమపౌరురాలైన రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం మహిళల పట్ల మోడీకి ఉన్న గౌరవం ఏంటో అర్థమవుతోందని మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు అక్కినేని వనజ విమర్శించారు. మణిపూర్ ఘటన చాలా సిగ్గుచేటన్నారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో అర్థనగ్నంగా మహిళలను ఊరేగించడం దురదృష్టకరమని, ప్రధాని మోడీ ఈ విషయాన్ని ఖండించకపోవడం అత్యంత దారుణమన్నారు. మహిళల పట్ల మోడీకున్న గౌరవమేంటో అర్థమవుతుందన్నారు. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాడు గీతా ముఖర్జీ పార్లమెంటులో మహిళా బిల్లును అనాడే ప్రవేశపెట్టాలన, దాన్ని బిజెపి అడ్డుకుందన్నారు. మహిళా బిల్లు 2024 కూడా ఉపయోగపడే అవకాశం లేదన్నారు. ప్రపంచంలో దాదాపు 28 దేశాల్లో మహిళలు అత్యంత సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. సాఫ్ట్వేర్ రంగంలో కూడా స్త్రీలు పురుషుల కంటే సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేయాలని ఆమె కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తుందని ముఖ్యంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయాలని చూడడం అత్యంత దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం 25 లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్ రుణాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. మోడీ అమిత్ షాలు ఆదానీ, అంబానీలకు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అప్పనంగా అప్పజెబుతున్నారని విమర్శించారు. ఎంతోమంది మేధావులను ప్రశ్నించే గొంతులను నొక్కి అక్రమ కేసులు బనాయించి జైళ్ళలో పెడుతున్నారని ఆమె పేర్కొన్నారు. బ్లాక్ మెయిల్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని ఈ మహాసభ వేదికగా చర్చించి ఆ దిశగా తీర్మానాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళ రక్షణ చట్టాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు.

భారతదేశ భవిష్యత్తు యువత మహిళలపై ఆధారపడి ఉంది

– సిపిఐ రాష్ట్ర సహా కార్యదర్శి ఉప్పల నాగేశ్వరరావు

భారతదేశ భవిష్యత్తు ఒకవైపు యువత మరోవైపు






మహిళలపై ఆధారపడి ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సతీసహగమన దురాచారాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి నాడు రాజా రామ్మోహన్ రాయ్, వీరేశలింగం లాంటి సంఘ సంస్కర్తలకు అండగా మహిళలు నిలిచారన్నారు. మోడీ పార్లమెంటులో మహిళా చట్టం చేసి మహిళల ఓట్లు కొల్లగొట్టడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. 9 సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం 115 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందన్నారు డాలర్ విలువ 86 రూపాయలకు ఎందుకు పడిపోయిందో మోడీ సమాధానం చెప్పాలన్నారు. మాటల మాంత్రికుడిగా మోడీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో బిజెపికి ఘోర పరాజయంతప్పదని సర్వేలు చెబుతున్నాయన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై బలహీనవర్గాలపై దాడులు, అత్యాచారాలు, మానభంగాలు జరుగుతుంటే పాలకులు ప్రశ్నించకపోవడం దుర్మార్గమన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసిందని విమర్శించారు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి 18 జిల్లాల్లో 440 మండలాల్లో కరువు విలయతాండవం చేస్తుంటే ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కరువు నివారణ చర్యలు చేపట్టడంలో జగన్ విఫలమయ్యారని విమర్శించారు. మహిళలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలను విద్య, వ్యాపార, రాజకీయ రంగాల్లో సమాన హక్కులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి దశలవారీగా మద్యపానం నిషేధం చేస్తామని చెప్పి నేడు విపరీతంగా బెల్టు షాపులు ఏర్పాటు చేశారని విమర్శించారు. మహిళలు సంపూర్ణ మద్యపానం నిషేధం దిశగా పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ విమల, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని తదితరులు ప్రసంగించారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, కర్నూల్, నంద్యాల జిల్లా కార్యదర్సులు గిడ్డయ్య, రంగనాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, మహిళా సమాఖ్య నాయకులు విమల, బషీరునిసా, సుగుణమ్మ, రాణి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, కర్నూల్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్సులు నాగరాముడు, ధనుంజయుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, జిల్లా కార్యావర్గ సభ్యులు సుంకయ్య, రాధాకృష్ణ, లక్ష్మి నారాయణ, మోటా రాముడు, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, నాయకులు సుబ్బరాయుడు, శ్రీనువాసులు, చెన్నయ్యతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రబీ సీజన్లో వరి పంటలు వేయవద్దు.

**-మండల వ్యవసాయ శాఖ అధికారి బి నాగేశ్వర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 17:
రబీ సీజన్లో రైతులు వరి పంటలు వేయవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి బి నాగేశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మహానంది మండలంలోని గాజులపల్లె, నంది పల్లె,సీతారామపురం గ్రామ రైతులను కలిసి ఈ రబీ సీజన్లో వరి పంట వేయరాదని మండల వ్యవసాయ శాఖ అధికారి బి .నాగేశ్వరరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో మండలంలోని తెలుగుగంగ ప్రాజెక్టు మరియు కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించే అవకాశం లేదని, తెలుగు గంగ మరియు కేసీ కెనాల్ ప్రాజెక్టు అధికారులు చెప్పడం జరిగిందని,రైతులు ఈ రబీ సీజన్లో వరి పంట ఎట్టి పరిస్థితులలో వేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. బోరు అవకాశమున్న రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన మొక్కజొన్న, మినుము, కొర్ర, ఆవాలు లాంటి పంటలను మాత్రమే వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి , తెలుగు గంగ ప్రాజెక్టు జె ఈ రాజా



సుబ్బారావు , గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.




# పాఠశాలలో విద్యార్థులు తినలేని...

# జగనన్న గోరుముద్ద

**-పాఠశాల చుట్టు ప్రహరిగోడ నిర్మించాలి: ఐసా**

**-నిద్ర మత్తులో విద్యాశాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు.**

ఆంధ్ర ప్రగతి కొత్తపల్లి నవంబర్ 17:
కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఐసా) ఆధ్వర్యంలో స్థానిక గ్రామంలోని రోడ్డు మీద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసా జిల్లా కార్యదర్శి యస్.నాగార్జున మాట్లాడుతూ..ముసలి మడుగు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కనీసం తాగేందుకు త్రాగునీరు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు ఎక్కిళ్ళు వస్తే ఊర్లోకి వెళ్లి నీటిని తాగి దాహం తీర్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఒకవైపు నాడు-నేడు తో స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నమని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇక్కడ విద్యార్థులకు తాగునీరు కూడా అందిచలేని స్థితిలో ఉందని విమర్శించారు.పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం జగనన్న గోరుముద్ద రుచిగా,నాణ్యత,ఉడికి ఉడకని అన్నము పెడుతున్నారని దీని వల్ల విద్యార్థులకు ఫుడ్ ఫాయిజిన్ అయ్యే అవకాశం ఉందని, దీని వల్ల విద్యార్థులు ఎక్కువగా మధ్యాహ్నం ఇంటి నుంచి క్యారేర్లు తెచుకుంటున్నారని,అదేవిధంగా పాఠశాలకు ప్రహరి గోడ లేక పోవడం వల్ల చుట్టూ వున్న చెట్లు,పొదలు,కలాల నుంచి స్కూల్లోకి పాములు, తేళ్లు వస్తుండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని కావున ఇప్పటికైనా ఉన్నత స్థాయి విద్యాధికారులు,ప్రాజా ప్రతినిధులు స్పందించి ముసలి మడుగు గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామంలోని యువతను,విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరించి మండల విద్యాధికారి కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐసా ఆత్మకూరు డివిజన్ అధ్యక్షుడు వర్ధన్, ఐసా మండల నాయకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా చౌక బియ్యం తరలిస్తున్న ఆటో బోల్తా ఒకరికి తీవ్ర గాయాలు.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం నవంబర్ 17:



మండలంలోని కోటకొండ, చిన్నయ్య స్వామి చెంచుగూడెం గ్రామాల మధ్య చౌక బియ్యం తరలిస్తూ ఆటో బోల్తాపడడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు రుద్రవరం గ్రామానికి చెందిన ఓవ్యక్తి తన ఆటో ద్వారా గ్రామాలలో చౌక దుకాణం బియ్యాన్ని కొనుగోలు చేసి వాటిని బస్తాలలో నింపుకొని అక్రమంగా తరలిస్తుండగా కోటకొండ గ్రామ సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడిందన్నారు. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో అతన్ని 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. అక్రమంగా చౌక దుకాణం బియ్యాన్ని తరలిస్తూ ఎవరైనా అధికారులు స్వాధీనం చేసుకుంటారేమోనని భయంతో ఆటోను వేగంగా నడిపి ప్రమాదం బారిన ఆటో డ్రైవర్ పడ్డారని గ్రామస్తులు తెలిపారు.

# విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర'ను విజయవంతం చేయండి.

**-కేంద్ర ఆర్థిక శాఖ బ్యాంకింగ్ డైరెక్టర్ సంజయ్ కుమార్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 17:
ఈ నెల 26 నుండి వచ్చే ఏడాది జనవరి 26 వరకు 60 రోజుల పాటు నిర్వహించే విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర'ను విజయవంతం చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ బ్యాంకింగ్ డైరెక్టర్ సంజయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణపై జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో కలిసి సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటివరకు సంక్షేమ పథకాల లబ్ధి అందని వాళ్లకు కూడా చేరే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి వచ్చే ఏడాది జనవరి 26 వరకు 60 రోజుల పాటు 4 వాహనాల ద్వారా రోజుకు రెండు గ్రామాలు చొప్పున 489 గ్రామాల్లో పర్యటించే విధంగా పక్కా ప్రణాళిక రూపొందించామన్నారు. ఇందుకోసం 37 మంది జిల్లా అధికారులను కేటాయించి బాధ్యతలు అప్పగించామన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన, సురక్షా భీమా యోజన, పోషణ శక్తి నిర్మాణ అభియాన్, జన్ ధన్ యోజన వంటి పథకాలను ప్రోత్సహిస్తామన్నారు. ఇప్పటివరకు ప్రయోజనం పొందని పౌరులకు చేరువయ్యే లక్ష్యంతో చేపట్టిన విక్షిత్ భారత్ సంకల్ప యాత్ర'ను జిల్లాలో విజయవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

